# నా ప్రేమ

## నేను నీకు దాసోహం





# నా ప్రేమ,
# నేను నీకు దాసోహం



మీనాక్షి
(కలం పేరు)

ప్రచురణ కర్త:
**మీనాక్షి** (కలం పేరు)

ప్రతులకు:
ఫ్లాట్ నెం. 003, సాయి లక్ష్మి అపార్ట్‌మెంట్,
బస్‌స్టాప్ ఎదురుగా, గీతా & స్వప్న హస్పిటల్ వద్ద,
చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-62.
ఫోన్: 8297891520

ప్రథమ ముద్రణ : 2015
సర్వ హక్కులు గ్రంథ కర్తవి

ప్రతులు : 1000

వెల : రూ॥ 125/-

ప్రింటర్స్ :
యూనివర్సల్ ప్రింటర్స్,
హైదరాబాద్.
ఫోన్: 9392465301


HOSPITAL

అది ఓ మానసిక వైద్యశాల అది సరిగ్గా రాత్రి 11:00 గం॥లు అంతా నిదురిస్తున్న సమయం, అంతా ఎటుచూసినా చీకటి కేవలం ఒక గదిలోనే కాంతి ఫజంలా వెలుగు కన్పిస్తుంది. అక్కడ నుంచి అటువైపుగా కాగితాలు కదులుతున్న శబ్దం. అటుగా పరిశీలిస్తూ వెళ్ళిన నాకు ఓ అందమైన ఆణిముత్యంలాంటి అమ్మాయి, ఓ డైరీని కన్నీళ్ళతో వ్రాస్తుంది నాకు అర్ధం కాలేదు. ఇది మానసిక వైధ్యశాల, అలాంటిది ఇక్కడ మానసిక రోగులకు కనీసం తాము ఎవరో తమకే తెలియని స్థితిలో ఉంటారు అలాంటిది తన గురించి తాను వ్రాసుకోగలిన మేధా

సంపత్తు కలిగిన ఈమె మానసిక రోగి ఎలా అయ్యింది. ఆమెకు నిజంగా రుగ్మత ఉన్న మనిషేనా? లేక ఎవరైనా బలవంతంగా ఆమెను ఇక్కడ తెచ్చిపడేసారా అని పలు అనుమానాలు నా మనస్సులో మొదలైనాయి. ఏమి చేద్దాం, పలకరిస్తాము అని అనుకున్నాను కాని ఓ ఆడపిల్లను అది కూడ అ స్థితిలో ఇక్కడ ఉన్న అమ్మాయిని పలకరించడం సరి అయినది కాదు అని వెనక్కు తగ్గాను.

ఇంతలో నా భుజంపై ఓ చెయ్యి వచ్చి వాలింది. ఒకసారిగా ఉలిక్కిపడ్డాను. నా ముఖంలో ముచ్చెమటలు పట్టాయి. వెనక్కి తిరిగి చూస్తే మామయ్య. ప్రశాంత్ ఫ్లైట్ ఎన్ని



గంటలకు వచ్చింది. ఇప్పుడేనా రావటం అని అడిగాడు అవును అన్నాను. ఇంతలో లోపలికి వెళ్ళిన నాకు ఆ అమ్మాయి లైటు ఆఫ్ చెయ్యడం కనిపించింది. ఎలాగైనా అ అమ్మాయి గురించి తెలుసుకోవాలనే నా మనస్సు నిర్ణయిం చుకుంది. ఇక తెల్లవారింది పక్షులు కిలకిల రావాలతో ఆ ప్రాంతం మనస్సుకు ఎంతో అహ్లాదాన్ని ఆనందాన్నీ ఇచ్చింది ఎప్పుడు ప్రశాంత్‌ను నా పేరులో చూడడమే గాని నిజంగా దాని అనుభూతిని పొందలేదు.

ఇలా ప్రకృతి రూపంలో చూడడం అదే మొదటి సారి. ఆ మానసిక శిబిరం మా ఇంటికి కొంత దూరం కావటంతో వాళ్ళ

అరుపులు మాటలు మాకు ఏమీ వినిపించవు. ఈ ప్రకృతి ఎంత బాగుంది. అనుకొంటుం డంగా మావయ్య వచ్చి ప్రశాంత్ ఇవాళ ఆసుపత్రికి వస్తావా లేక ఇవాళ్ల ఈ ప్రాంతాన్ని ఆస్వాదిస్తావా? అని అడిగాడు. నేను ఒక్క క్షణం ఆలోచించాను. ఈ ఊరికి రాగానే నామనస్సును పలకరించిన ఆ అమ్మాయిని ముందు చూడనా లేక నన్ను పలకరించిన ఈ ప్రకృతి చూడనా అని ఆలోచించాను. కాని నాకు ఎందుకో ఆ అమ్మాయినే చూడాలనే అనిపించింది.ముందు హాస్పిటల్ అని అన్నాను.

నేను మావయ్య ఇద్దరం కలిసి అక్కడికి వెళ్ళాము. అక్కడ అందరినీ చూచి నేను



చలించిపోయాను.  నా కళ్ళల్లో నీరు ఆగలేదు. ఎంత నేను మానసిక వైద్యం చదివినా అందరి కష్టాన్ని ప్రత్యక్షంగా చూడడం ఇదే మొదటిసారి కదా అందుకే నేను నా మదిని ఆపుకోలేక పోయాను.  అక్కడ ఉన్న సిబ్బందికి మావయ్య నన్ను పరిచయం చేశారు.

హి ఈస్ ప్రశాంత్ ఎమ్.బి.బి.ఎస్.

సైకాలజిస్ట్

ఈ మధ్యనే స్టడీస్ కంప్లీట్ చేశాడు. మొన్ననే లండన్ నుంచి వచ్చాడు నా మేనల్లుడు.

అందరూ నాకు చాలా నచ్చారు. చాలా

బాగున్నారు. నేను మామయ్య రూమ్‌లోనికి వచ్చాము. ఐ హగ్గుడు మావయ్య. వావ్ ఎంత బాగుంది ఈ చోటు అత్తయ్య మీరు నెలకొలిపిన ఈ సంస్థ మామయ్య గ్రేట్ ఇక్కడ మనికి అన్నీ దొరుకుతున్నాయి. నేను ఇక్కడ అన్ని సెక్షన్స్ చూడాలని అనుకుంటున్నాను. సరే పద అన్నాడు మావయ్య నీకు కూడా చాలా ఉపయోగపడ్తుంది అన్నాడు. అలా మేము ఇద్దరం కలిసి అన్ని డిపార్ట్‌మెంట్స్ చూశాము. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, మెడిటేషన్ హాల్, చర్చ్, గార్డెన్, మ్యూజిక్ రూమ్, కాన్‌ఫ్రెన్స్‌హాల్ & లాస్ట్ బట్ నాట్ లీస్ట్ పేషంట్ రూమ్స్ అక్కడికి రాగానే నాలో తెలియని తృష్ణ నన్ను

పలకరించిన ఆమెను చూడాలని తపన, ఆమెది ఆకరిది కాక ఆకరి గది.

అన్ని గదిలోంచి ఏదో విచిత్రమైన సంభాషణ ఏడుస్తూ నవ్వుతూ అన్ని గదులు మేము పరిశీలిస్తు వచ్చి ఆమె గది దగ్గర ఆగాము. అన్ని గదులలోనుంచి ఏవేవో మాటలు వినిపించినా నాకు ఆమె గది దగ్గర మాత్రం నిశబ్దం రాజ్యం మేలుతుంది ఒక మాట లేదు.

అప్పుడే అడగనా లేక మళ్ళీ అడగనా అని ఆలోచించాను. నా మనస్సు ఆగలేదు. అడిగేశాను మావయ్యను తాను ఎవరు అని,

మామయ్య తానా! మానస అని చెప్పాడు, వావ్ పేరు చాలా బాగుంది అనుకున్నాను నాలో నేనే. తనకు ఏమి అయ్యింది అన్నాను. ఆమె ఎలా ఇక్కడ అని అడిగాను. ఆమె ఓ విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతుంది. ఎప్పుడు చావాలనే కోరిక? ఎవరో ఆమెతో ఉన్నట్లు ఎప్పుడు తనలో తానే మాట్లాడుకుంటుంది. ఏమన్నా అడిగితే నా మనస్సుతో మాట్లాడుతూ వున్నాను అంటుంది మరి. ఎంతో తెలివైన అమ్మాయి. ఎంతో మేధాసంపత్తితో మాట్లాడు తుంది అసలు ఆ అమ్మాయిలో మెచూరిటీని చూస్తే ఆ మాటలు చూస్తే అసలు ఆమెను ఎవరు ఓ మానసిక వ్యాధితో బాధపడుతుంది

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Na+Prema+Nenu+Neeku+Dasoham**

* * *